ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## సంపన్నులను దృష్టిలో ఉంచుకొనే 'రైల్వే' విధానాలు
రాహుల్ ఆరోపణ 2లో..

సంపుటి: 1 | సంచిక: 329 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 4 మార్చి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్




### భవిష్యత్ వెల్లడించిన ప్రధాని
### పూర్తిస్థాయి కేబినెట్‌తో సమావేశమైన మోదీ

న్యూఢిల్లీ, మార్చి 3 (ప్రభాత ఉదయం): ఆర్థిక మంత్రి 'నిర్మలా సీతారామన్' ఫిబ్రవరి 1 మధ్యంతర బడ్జెట్ 2024 ప్రవేశపెట్టిన సమయంలో వికసిత భారత్ గురించి ప్రస్తావించారు. ఆదివారంజరిగిన మంత్రి మండలి సమావేశంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంబంధించిన విజన్ ఇండియా డాక్యుమెంట్‌ను మోదీ సమర్పించినట్లు సమాచారం. ప్రణాళికలు పౌరులకు సాధికారత కల్పించడం, స్థిరమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంపై ఆధారపడి ఉంటుంది. 25 ఏళ్ల ప్రణాళికలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా టెక్నాలజీ, ఆవిష్కరణల పరంగా ప్రపంచానికి నాయకత్వం వహిస్తుంది. 2021 డిసెంబర్ నుంచి జనవరి 2024 వరకు మంత్రిత్వ శాఖలలో జరిగిన సమావేశాల తర్వాత విజన్ డాక్యుమెంట్ తయారు చేశారు. మంత్రులు, శాఖల కార్యదర్శులు పాల్గొన్న ఈ సమావేశంలో ప్రధాని గంటపాటు మాట్లాడారు. భవిష్యత్ సాంకేతికతల కోసం బడ్జెట్‌లో ఒక లక్ష కోట్లు కేటాయించడం, ఆవిష్కరణలో భారతదేశం ముందుంటుందనే ఆలోచనలు కూడా ఇందులో ప్రధానమని తెలుస్తోంది. వికసిత్ భారత్ సెమినార్‌లను ప్రతి శాఖ ఎజెండాలో చేర్చాలని, అంతే కాకుండా తమ ఆలోచనలు, కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రధాని మోదీ కోరినట్లు తెలుస్తోంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ వంటి వ్యాపార సంస్థలు కూడా దీనిపై చర్చలు ప్రారంభించాలని కోరారు.

## లోక్‌సభ ఎన్నికలపై
# గులాబీ బాస్ ఫోకస్



### ఇద్దరు ఎంపీ అభ్యర్థులు ఖరారు
### 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ

హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం): తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో.. ప్రధాన పార్టీలన్ని ఎంపీ అభ్యర్థులను ప్రకటించే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే.. బీజేపీ 9 మందితో తొలిజాబితాను విడుదల చేయగా.. ఇప్పుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ఇద్దరు ఎంపీ అభ్యర్థులను ప్రకటించారు. చాలా రోజుల తర్వాత తెలంగాణ భవన్‌కు వెళ్లిన కేసీఆర్.. కరీంనగర్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తెలంగాణలో లోక్ సభ ఎన్నికల హడావుడి మొదలైంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించిన ఫలితాలు వచ్చిన నేపథ్యంలో.. అన్ని ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సిద్ధం చేసే పనిలో పడ్డాయి. నిన్ననే.. 9 మంది అభ్యర్థులతో బీజేపీ తొలి జాబితా విడుదల చేయగా.. అధికార పార్టీ అయిన కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా అభ్యర్థులను ప్రకటించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే.. ఇన్ని రోజులు రెస్ట్ మోడ్‌లో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. సమయం దగ్గరపడుతున్న వేళ లోక్ సభ ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. చాలా గ్యాప్ తర్వాత.. మళ్లీ తెలంగాణ భవన్‌కు వచ్చిన గులాబీ బాస్ కేసీఆర్ ఇద్దరు ఎంపీ అభ్యర్థుల పేర్లను కూడా ఖరారు చేశారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత.. అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న గులాబీ బాస్ కేసీఆర్.. కోలుకున్న తర్వాత ఓసారి తెలంగాణ భవన్‌కు రాగా.. ఆ తర్వాత మళ్లీ వచ్చారు. ఈ సందర్భంగా.. కేసీఆర్‌కు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే.. కరీంనగర్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. కరీంనగర్ నుంచి బోయినపల్లి వినోద్ పేరును, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్‌ను అభ్యర్థులుగా గులాబీ బాస్ ప్రకటించారు. అంతకు ముందు... ..మిగతా 2లో



### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
# బీఆర్ఎస్ ఎమ్మెల్యే
### కుటుంబ సమేతంగా భేటీ అయిన తెల్లం వెంకట్రావ్
### మరోసారి తెరపైకి పార్టీ మార్పు వార్తలు

హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణలో జంపింగ్ జపాంగుల పర్వం ఊపందుకుంటోంది. ప్రతిపక్ష పార్టీగా మారిన బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరిగా నేతలు.. అధికార కాంగ్రెస్ బాట పడుతున్నారు. ఇప్పటికే ఎంపీ వెంకటేషన్ నేత గులాబీని వీడి హస్తం గూటికి చేరుకున్నారు. మరో ఎంపీ బీబీ పాటిల్ కారు దిగి కమలం కండువా కప్పుకున్నారు. మరికొందరు కీలక నేతలు కూడా హస్తంతో దోస్తీకి కసరత్తులు చేస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు ఊపందుకున్నాయి. భద్రాచలం ..మిగతా 2లో

## అత్తాపూర్ పిస్తా హౌస్‌లో అర్ధరాత్రి
# దుండగుల వీరంగం
### భోజనం చేస్తున్న వినియోగదారులపై విచక్షణ రహితంగా దాడులు
### ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని హోటల్ బయటికి పరుగులు



రౌడీలు దాడి చేసిన పిస్తా హౌస్

రాజేంద్రనగర్, మార్చి 3 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లోని పిస్తా మండి హోటల్లో అర్ధరాత్రి దుండగులు వీరంగం సృష్టించారు. శనివారం అర్ధరాత్రి అత్తాపూర్ పిస్తా మండి హౌస్ కి కొంతమంది చొరబడి భోజనం చేస్తున్న వినియోగదారులపై దుండగులు విచక్షణారహితంగా దాడులు చేశారు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన భోజనం చేస్తున్న వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని హోటల్ బయటికి పరుగులు తీశారు. ఇంతటితో ఊరుకోకుండా దుండగులు హోటల్ బయట నిలిపి ఉంచిన వినియోగదారుల ద్విచక్ర వాహనాలను సైతం ధ్వంసం చేశారు. ఐదుగురు దుండగులు అర్ధరాత్రి 12:20 నిమిషాలకు హోటల్‌లోకి చొరబడ్డట్టు యాజమాన్యం తెలిపింది. హోటల్లో భోజనం చేస్తామని సిబ్బందిని అడగడంతో సమయం అయిపోయిందని బదులిచ్చారు. దీంతో ఒక్కసారిగా కోపోద్రిక్తులైన దుండగులు లోపలికి వెళ్లి భోజనం చేస్తున్న వినియోగదారులపై విచక్షణ రహితంగా దాడులు చేశారు. ఒక్కసారిగా జరిగిన హఠాత్పరిణామంతో భయాందోళనకు గురై కేకలు వేసి బయటకు పరుగులు తీశారు. దుండగులు వినియోగదారులు హోటల్ సిబ్బందిపై దాడికి పాల్పడుతుండగా వారిలో ఒకరు తమ సెల్ ఫోన్‌తో వీడియో తీయడం గమనార్హం. దుండగులు దాడి చేసిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో నమోదయ్యాయి. అనంతరం హోటల్ మేనేజర్ మతిన్ వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన ఘటనపై ..మిగతా 2లో

## బీజేపీకి పార్టీ ఫండ్‌గా ప్రధాని మోదీ
# రూ.2 వేల విరాళం



ఢిల్లీ, మార్చి 3 (ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజేపీ పార్టీకి రూ.2000 విరాళంగా ఇచ్చారు. 'నమో' యాప్ ద్వారా శనివారం ఈ విరాళాన్ని ప్రధాని మోదీబీజేకి పార్టీ ఫండ్‌గా అందజేశారు. ఈ సందర్భంగా 'నమో' యాప్ ద్వారా 'డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్' లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ పేమెంట్‌కు సంబంధించిన స్లిప్‌ను షేర్ చేశారు. 'బీజేపీకి దోహదపడటం, వికసిత్ భారత్ నిర్మాణం కోసం మన ప్రయత్నాలను బలోపేతం చేయటం సంతోషంగా ఉంది. 'నమో' యాప్ ద్వారా ప్రతీ ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని కోరుతున్నాను' అని ప్రధాని మోదీ 'ఎక్స్ 'లో పోస్ట్ చేశారు. డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్.. ప్రచార కార్యక్రమాన్ని మార్చి 1 నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రారంభించారు. ఆయన కూడా రూ. 1000 విరాళాన్ని పార్టీకి అందించారు. 'ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ..మిగతా 2లో

## రాష్ట్రంలో రెండు రోజులు
# మోదీ పర్యటన
### నేడు నాగ్‌పూర్ నుంచి నేరుగా ఆదిలాబాద్‌కు మోదీ
### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
### పార్టీ ఎన్నికల ప్రచారాన్ని సైతం ప్రారంభించనున్న మోదీ
### బహిరంగ సభలు పార్టీకి మరింత ఊపు తెస్తాయని భావిస్తున్న బీజేపీ నేతలు
### స్వాగతం పలకనున్న గవర్నర్, సీఎం, ఇతర నేతలు
2



## నాకు టికెట్ ఇవ్వకుంటే
# నా దారి నేను చూసుకుంటా
### బీజేపీ సిట్టింగ్ ఎంపీ..

హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం): దేశ వ్యాప్తంగా బీజేపీ 195 లోక్ సభ సీట్ల ప్రకటన కాషాయ శ్రేణుల్లో జోష్ నింపింది. తెలంగాణలో 17 సీట్లకుగాను ఏకంగా 9 పార్లమెంట్ సీట్ల ప్రకటనతో ఎన్నికలకు రెడీ అయింది బీజేపీ. అయితే అందరు అనుకున్నట్టే ఆదిలాబాద్ సిట్టింగ్ సీటును పెండింగ్‌లో పెట్టింది అదిష్టానం. సిట్టింగ్ ఎంపి సోయంకు టికెట్ ఇంకా ఖరారు చేయకపోవడంతో ఆ పార్లమెంట్ కాషాయసేనలో హైటెన్షన్ నెలకొంది. ఆదిలాబాద్ హాట్ సీట్ కావడం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా నలుగురు ఎమ్మెల్యేలు భారీ విజయాన్ని అందుకోవడంతో అందరి చూపును అకర్షిస్తోంది. బీజేపీకి ఈ పార్లమెంట్‌లో ఓటు బ్యాంక్ భారీగా పెరగడంతో ఏకంగా ..మిగతా 2లో

# రాష్ట్రంలో రెండు రోజులు మోదీ పర్యటన

**నేడు నాగ్‌పూర్ నుంచి నేరుగా ఆదిలాబాద్‌కు మోదీ**
**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**
**పార్టీ ఎన్నికల ప్రచారాన్ని సైతం ప్రారంభించనున్న మోదీ**
**బహిరంగ సభలు పార్టీకి మరింత ఊపు తెస్తాయని భావిస్తున్న బీజేపీ నేతలు**
**స్వాగతం పలకనున్న గవర్నర్, సీఎం, ఇతర నేతలు**



ఆదిలాబాద్/ న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండురోజుల పర్యటన నిమిత్తం సోమవారం రాష్ట్రానికి రానున్నారు. మొత్తం రూ.15,718 కోట్ల అభివృద్ధి పనులకు (4న ఆదిలాబాద్‌లో రూ.6,697 కోట్లు, 5న సంగారెడ్డిలో రూ.9,021 కోట్లు) శ్రీకారం చుట్టనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లకు గాను ఇప్పటికే 9 మంది అభ్యర్థులను బీజేపీ నాయకత్వం ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని సభలు పార్టీ యంత్రాగానికి మరింత ఊపు తెస్తాయని బీజేపీ నేతలు భావిస్తున్నారు.

### హైదరాబాద్ నుంచి సంగారెడ్డికి

ప్రధాని సోమవారం మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి ఉదయం 10.20 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రధానికి స్వాగతం పలకనున్నారు. కాగా మోదీ రోడ్డు మార్గంలో స్టేడియానికి చేరుకుంటారు. అక్కడ రెండు వేదికలు ఏర్పాటు చేయగా, అందులో మొదటి వేదిక నుంచి పలు అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపనలు, ప్రారంకోత్సవాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో గవర్నర్, సీఎం, కేంద్రమంత్రి పాల్గొంటారు. అనంతరం రెండో వేదికపైకి వెళ్లి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఇందులో కిషన్‌రెడ్డితో పాటు ఒకరిద్దరు కేంద్ర మంత్రులు, పార్టీ నేతలు బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ తదితరులు పాల్గొననున్నారు. ఆదిలాబాద్‌లో మోదీ సుమారు రెండు గంటల పాటు ఉండనున్నారు. ఇక్కడినుంచి మధ్యాహ్నం 12.10 గంటలకు హెలికాప్టర్‌లో బయల్దేరి నాందేడ్‌కు, అక్కడినుంచి ప్రత్యేక విమానంలో చెన్నైకు వెళ్లనున్నారు. సాయంత్రానికి హైదరాబాద్ చేరుకుని రాత్రికి రాజ్‌భవన్‌లో బస చేయనున్నారు.

మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లో సివిల్ ఏవియేషన్ రీసెర్చి ఆర్గనైజేషన్ (సీఏఆర్ఓ)ను జాతికి అంకితం చేస్తారు. అనంతరం సంగారెడ్డి పర్యటనలో పాల్గొంటారు. అక్కడ కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంకోత్సవాలు చేయనున్నారు. ప్రధాని పర్యటన పురస్కరించుకుని మొత్తం 2 వేల మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఇలావుండగా సోమవారం ఆదిలాబాద్‌కు వస్తున్న ప్రధాని మోదీకి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేశామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క తెలిపారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై దాడి!

రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ల విధానాలపై విమర్శలు ఎక్కుపెట్టడంతో పాటు ఈ రెండు పార్టీలు కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాయంటూ తీవ్రస్థాయిలో ఎండగట్టడం ద్వారా తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ప్రధాని శ్రీకారం చుట్టనున్నట్టు తెలుస్తోంది. పదేళ్లుగా తమ ప్రభుత్వం దేశాభివృద్ధికి పాటుపడుతుంటే...కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీలు వారసత్వ రాజకీయాలతో పాటు అవినీతి, నిరంకుశ రాజకీయాలు చేస్తున్నాయంటూ విరుచుకుపడనున్నట్టు సమాచారం. పలు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి, దేశ సర్వతోముఖాభివృద్ధికి, ప్రపంచ దేశాల్లో భారత్ గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టేందుకు తాము చేస్తున్న కృషిని వివరించనున్నారని సమాచారం

# సంపన్నులను దృష్టిలో ఉంచుకొనే 'రైల్వే' విధానాలు

న్యూఢిల్లీ, మార్చి 3 (ప్రభాత ఉదయం): సంపన్నులను దృష్టిలో ఉంచుకొని భారతీయ రైల్వేలో విధానాలను కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వివిధ ఛార్జీల పేరుతో టికెట్టు ధరలను పెంచడమే కాకుండా.. ఏసీ బోగీలను గణనీయంగా పెంచుతూ సాధారణ ప్రయాణికులకు రైల్వేలను దూరం చేస్తున్నారని దుయ్యబట్టారు. భారతీయ రైల్వే విధానాలను వ్యతిరేకిస్తూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ మండిపడ్డారు. 'డైనమిక్ ఛార్జీల పేరుతో దోచుకోవడం, పెరుగుతోన్న క్యాన్సలేషన్ రుసుం, ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరల పెంపు, ఇతర పేర్లతో టికెట్లపై ఏటా 10శాతం పెంచుతున్నారు. పేదలు అడుగు పెట్టలేని ఉన్నత వర్గం రైలును చూపించి ప్రజలను మభ్యపెడుతున్నారు. వయోవృద్ధులకు ఇచ్చే మినహాయింపులను వెనక్కి తీసుకోవడం ద్వారా గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం రూ.3700 కోట్ల ఆదాయం పొందింది. కార్మికులు, రైతులే కాకుండా విద్యార్థులు ప్రయాణించే జనరల్ బోగీలను తగ్గిస్తూ ఏసీ కోచ్‌లను గణనీయంగా పెంచుతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రయాణికులకు రైల్వేల్లో ప్రాధాన్యత లేకుండా పోయింది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇటువంటి దోపిడీలను దాచేందుకే రైల్వేకు ప్రత్యేక బడ్జెట్‌కు ముగింపు పలికారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేవలం సంపన్నులను దృష్టిలో ఉంచుకొనే రైల్వే విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు. ఇలా చేయడం రైల్వేపై ఆధారపడే కోట్ల మంది ప్రజలను మోసగించడమేనని దుయ్యబట్టారు.



### పాకిస్థాన్ కన్నా దారుణంగా భారత్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. దేశంలో నిరుద్యోగితకు కారణం మోదీ ప్రభుత్వం అవలంభించిన విధానాలేనని దుయ్యబట్టారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల చిరు వ్యాపారులకు నష్టం కలిగిందని పేర్కొన్నారు. యువతకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని మండిపడ్డారు. నిరుద్యోగంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్ కన్నా భారతదేశం వెనకబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌లో జరుగుతోన్న భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా దేశంలో నిరుద్యోగిత ఉందని రాహుల్ గాంధీ విమర్శించారు. పాకిస్థాన్ కన్నా భారతదేశంలో నిరుద్యోగం రెట్టింపుగా ఉందన్నారు. బంగ్లాదేశ్, భూటాన్ కన్నా దేశంలో ఎక్కువ మంది నిరుద్యోగులు ఉన్నారని రాహుల్ గాంధీ వివరించారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ తీసుకురావడంతో చిరు వ్యాపారులు కనుమరుగు అయ్యారని మండిపడ్డారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి...

నుంచి బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావ్ పార్టీ మారుతున్నట్లుగా గత కొంత కాలంగా వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సహా ఇతర ముఖ్య నేతలతో సమావేశమై మంతనాలు కూడా జరిపారని తెలుస్తోంది. కాగా.. ఎంపీ ఎన్నికలకు ముందే ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని సమాచారం. అయితే.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న తెల్లం వెంకట్రావు.. టికెట్ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్‌లో చేరి భద్రాచలం నుంచి పోటీ చేసి గెలిచారు. కాగా.. ఎన్నికల ఫలితాల రోజే.. కాంగ్రెస్‌దే అధికారమని స్పష్టత వచ్చిన సమయంలోనే.. తెల్లం వెంకట్రావు మళ్లీ హస్తంలోకి తిరిగి వచ్చేస్తున్నారన్న వార్తలు ప్రచారమయ్యాయి. రేవంత్ రెడ్డిని కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే.. అటు ఫలితాలు వచ్చాయో లేదో ఇటు పార్టీ మార్పులు మొదలయ్యాయన్న చర్చ కూడా నడిచింది. అయితే అవి పాత ఫోటోలని ఆయన కొట్టిపడేశారు. అనంతరం పలుమార్లు కాంగ్రెస్ నేతలను కూడా కలవడంతో మళ్లీ కాంగ్రెస్‌లో చేరతారన్న వార్తలు తెరపైకి వచ్చాయి. కాగా.. ఇప్పుడు మళ్లీ తెల్లం వెంకట్రావుకు కాంగ్రెస్ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. పార్టీ మార్పులో భాగంగానే ఆయన సీఎంతో భేటీ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఖమ్మం నుంచి ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శపథం చేశారు. మ్నొత్తం ఖమ్మంలో 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. పొంగులేటి అనుచరుడైన తెల్లం బీఆర్ఎస్ నుంచి గెలుపొందగా.. హస్తానికి 9 సీట్లు వచ్చాయి. అయితే ఇప్పుడు తెల్లం కాంగ్రెస్ పార్టీలో చేరితో పొంగులేటి శపథం నెరవేరినట్లవుతుంది.

# లోక్‌సభ ఎన్నికలపై గులాబీ బాస్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతంతో పాటు ఈ నెల 12న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న సమావేశం గురించి కూడా చర్చించినట్టు సమాచారం. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, సంతోష్‌కుమార్, వినోద్‌కుమార్‌తో పాటు కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు. సోమవారం.. మరో నలుగురు లేదా ఐదుగురు బీఆర్ఎస్ అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటించనున్నట్టు సమాచారం. అయితే.. కరీంనగర్‌లో 12వ తేదీన నిర్వహించే సభతో పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ శంఖారావం పూరించనుంది. రోడ్ షోలు, బస్సు యాత్రలతో పక్కా ప్రణాళితో ప్రచారం నిర్వహించనున్నట్టు తెలుస్తోంది.

# బీజేపీకి పార్టీ ఫండ్‌గా ప్రధాని మోదీ రూ.2 వేల విరాళం

మొదటి పేజీ తరువాయి...

వికసిత్ భారత్ నిర్మాణం కోసం నేను బీజేపీకి విరాళం ఇచ్చాను. నమో యాప్ ద్వారా అందరూ 'డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమంలో పాల్గొనండి' అని జేపీ నడ్డా 'ఎక్స్' ద్వారా పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాల ప్రకారం.. 2022-2023 ఏడాదిలో బీజేపీ రూ. 719 కోట్లు సేకరించినట్లు తెలిపింది. అదేవిధంగా 2021-2022తో పోల్చితే 17 శాతం అధికం. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 2022 -2023 ఏడాదికి రూ. 79 కోట్లు, 2021-2022 ఏడాదికి రూ. 95.4 కోట్లు పార్టీ ఫండ్ సేకరించినట్లు పేర్కొంది.

# మాధవీలత అభ్యర్థిత్వంపై వివాదాస్పదమైన రాజాసింగ్ వ్యాఖ్యలు

## సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు



హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి ఎంపికపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసినట్టుగా పేర్కొంటున్న వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి రాజాసింగ్ పోటీ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి మాధవీలత పేరును ప్రకటించడంపై ఆయన కాస్త అసంతృప్తిగా ఉన్నట్టు వార్తలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి నుంచి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారా అంటూ రాజాసింగ్ వ్యాఖ్యానించినట్లు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ అవుతోంది. తెలంగాణ నుంచి ప్రకటించిన 9 మంది అభ్యర్థుల్లో ఆయన పేరు లేకపోవడంపై రాజాసింగ్ కినుకు వహించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ విషయమై వివరణ కోరేందుకు ప్రయత్నించినా ఆయన నుంచి స్పందన రాలేదు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి అభ్యర్థిగా మాధవీలత పేరును భాజపా అధిష్ఠానం శనివారం ప్రకటించిన విషయం విదితమే. భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్‌ను ఆదివారం మాధవీలత దిల్లీలో కలిసి పార్టీలో చేరారు. సామాజిక మాధ్యమాల్లో రాజాసింగ్ చేసినట్టు చక్కర్లు కొడుతున్న వ్యాఖ్యలపై ఆమె దిల్లీలో స్పందించారు. 'మాది ఒక కుటుంబం. కుటుంబంలో అక్కాచెల్లెళ్లు, అన్నాతమ్ముళ్ల మధ్య మాటలు జరుగుతుంటాయి. అవన్నీ సర్దుకుంటాయి. తమ్ముడు అక్కను ఏమైనా అంటే తప్పు పట్టొచ్చా..? అని విలేకరులను ఆమె ఎదురు ప్రశ్నించారు.



# అత్తాపూర్ పిస్తా హౌస్‌లో అర్ధరాత్రి దుండగుల వీరంగం

మొదటి పేజీ తరువాయి...

ఫిర్యాదు చేశారు.

### రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అడ్డగోలుగా హొటళ్ల నిర్వహణ..

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అడ్డగోలుగా, ఇష్టానుసారంగా హొటళ్ల నిర్వహణ కొనసాగుతున్న పట్టించుకున్న నాథుడే లేడు.దీంతో హొటళ్ల యజమాన్యం రెచ్చిపోయి అర్ధరాత్రి వరకు నడిపిస్తున్నారు.దీంతో నిత్యం ఏదో ఒక హొటల్ లో గొడవలు జరుగుతున్నాయి.అత్తాపూర్ లోని పిస్తా,మండి హొటల్ అర్ధరాత్రి వరకు కొనసాగుతుంది.నిబంధనల ప్రకారం 11 గంటల వరకే మూసివేయాల్సి ఉన్న అర్ధరాత్రి వరకు నడిపించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పోలీసు ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.కాగా ఇటీవల ఇదే హొటల్ లో భోజనం చేస్తున్న వారికి చికెన్ కర్రీలో రూపాయి నాణేలు రావడం తీవ్ర కలకలం సృష్టించింది.ఇదేమని ప్రశ్నించే వినియోగదారులపై హొటల్ యాజమాన్యం సిబ్బంది దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే..

### పోలీసులు, గ్రేటర్ అధికారులు హొటళ్లపై నిఘా పెట్టాలి

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ హొటల్ల లో నాణ్యత లోపించడంతోపాటు అభద్రతతో తినడానికి రావాల్సి వస్తుందని మన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సర్కిల్ పరిధిలో పలు హొటల్ లో పాచిపోయిన వంటకాలు, మరో హొటల్లో బిర్యానీలో బల్లి, రూపాయి బిళ్ళ ఉండటంతో కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిస్తా హౌస్ లో శనివారం రాత్రి జరిగిన సంఘటనతో కస్టమర్లు హొటల్ కు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. హొటల్లు సమయపాలన పాటించడం లేదని పోలీసు అధికారులు హొటల్ నిర్వాహకులకు సమయపాలన నిబంధనలు పాటించే విధంగా ఆదేశాలు చేయాలని కస్టమర్లు కోరుతున్నారు.

# నాకు టికెట్ ఇవ్వకుంటే నా దారి నేను చూసుకుంటా

మొదటి పేజీ తరువాయి...

42 మంది టికెట్ కోసం పోటీ పడుతున్నారు. అందుకే ఈ టికెట్‌ను అధిష్టానం హోల్డ్ చేసినట్టుగా తెలుస్తోంది. అయితే ఆరునూరైనా సీటునాదేనని.. గెలిచేది కూడా నేనే అని కుండ బద్దలు కొడుతున్నారు ఆ సిట్టింగ్ ఎంపి. తనకుటికెట్ రాకుండా రాష్ట్ర కాషాయ అగ్ర నేతలే అడ్డుపడుతున్నారని.. టికెట్ ఇస్తే ఎక్కడ గెలుస్తానో ఎక్కడ కేంద్రమంత్రిని అయిపోతానో అన్న భయం పార్టీ కీలక నేతల్లో ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు సోయం బాపురావు. అందుకే మొదటి లిస్ట్‌లో టికెట్ రాకుండా పావులు కదిపారని సంచలనవ్యాఖ్యలు చేశారు. కొమ్మపై ఆధారపడిన పక్షిని కాదు.. రెక్కల మీద ఆధారపడ్డ పక్షిని.. స్వతహాగా ఎగరగలను.. టికెట్ రాకపోతే నా దారి నేను చూసుకుంటా అంటూ హెచ్చరించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సీటు నాదే..గెలిచేది కూడా నేనే.. పార్టీ ఏదనేది అధిష్ఠానం ఆలోచించుకోవాలన్నారు. 2019లోటికెట్ ఇస్తా అంటే పారిపోయిన నేతలే టికెట్ కోసం పోటీపడుతున్నారన్నారు. ఏ బలం లేని సమయంలో నా సొంత బలంతో బీజేపీకి విజయం అందించానన్నారు. జెడ్పీటీసీ లను , ఎంపిపిలను, చివరికి నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించానని తెలిపారు. నా బలం బలగం కావాలనుకుంటే పార్టీ టికెట్ ఇస్తుంది.. అందుకే రెండో లిస్ట్‌లో టికెట్ వస్తుందని భావిస్తున్నానన్నారు.

# మరోసారి పోటీకి రంజిత్ రెడ్డి నో ఇంట్రెస్ట్

## చేవేళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎవరు?




చేవేళ్ల, మార్చి 3 (ప్రభాత ఉదయం): చేవేళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి పోటీపై అనిశ్చితి నెలకొంది. తాను మరోసారి బరిలో దిగేది లేనిది ఆయన ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేపదు. దీంతో గులాబీ దళపతి ప్రత్యామ్నాయ నేతల పేర్లను పరిశీలిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాజయం నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒక్కసారిగా ఢీలా పడిపోయాయి. వరుసగా రెండుసార్లు అధికారంలో వుండటం.. ఇప్పుడు పవర్ లేకపోవడంతో గులాబీ దండు తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోయింది. వారిని తిరిగి యాక్టీవ్ చేసేందుకు కేటీఆర్, హరీశ్ రావులు తీవ్రంగా శ్రమించారు. సరిగ్గా ఇదే సమయంలో కేసీఆర్ సైతం తుంటి ఎముకకు గాయం కావడంతో ఇంటికే పరిమితమయ్యారు. ఇప్పుడిప్పుడే ఆయన జనంలోకి వస్తున్నారు. కొద్దిరోజుల క్రితం నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై వాడి వేడి విమర్శలు చేశారు. మరోవైపు.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి కోలుకోవాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదం. ఈ నేపథ్యంలో కేసీఆర్ వేగం పెంచారు. లోక్‌సభ ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలను కైవసం చేసుకుని పట్టు పెంచుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు వచ్చిన చంద్రశేఖర్ రావు.. కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఆయన నిర్ణయించారు. ఇదిలావుండగా.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి బీజేపీ తెలంగాణలోని 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి మంచి ఊపు మీదుంది. కాంగ్రెస్ కూడా రేపో, మాపో అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ లిస్ట్‌లో వెనుకపడకుండా వుండాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపికపై ఆయన కసరత్తు ప్రారంభించారు. అయితే చేవేళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి పోటీపై అనిశ్చితి నెలకొంది. తాను మరోసారి బరిలో దిగేది లేనిది ఆయన ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేపదు. దీంతో గులాబీ దళపతి ప్రత్యామ్నాయ నేతల పేర్లను పరిశీలిస్తున్నారు. కేసీఆర్ సూచనల మేరకు తెలంగాణ భవన్‌లో చేవేళ్ల నియోజవకర్గానికి చెందిన నేతలు కొప్పులు మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్ రెడ్డిలతో చర్చలు జరిపారు. అయితే వీరు ముగ్గురు తమకు ఎంపీగా పోటీ చేయడానికి ఆసక్తి లేదని తెలిపారు. దీంతో పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కేటీఆర్ వారికి సూచించారు. చేవేళ్ల బరిలో కాసాని వీరేశం, సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి పేర్లను బీఆర్ఎస్ పార్టీ పరిశీలిస్తున్నట్లుగా సమాచారం. మరి వీరిలో ఎవరికి కేసీఆర్ టికెట్ ఖరారు చేస్తారో చూడాలి.


# 6న కాళేశ్వరం పరిశీలనకు నిపుణుల కమిటీ రాక

హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. అయితే.. ఈ నేపథ్యంలో మేడిగడ్డ పిల్లర్ ఘటన దీనికి మరింత బలాన్ని చేకూర్చుతుండగా.. కాళేశ్వరం నిర్మాణంపై విచారణ జరపాలని బీజేపీ సైతం కోరుతోంది. ఈ క్రమంలోనే.. 6వ తేదీన కాళేశ్వరం పరిశీలనకు నిపుణుల కమిటీ రానున్నట్లు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నిపుణుల కమిటీ రాకను స్వాగతిస్తున్నాం.. అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. నేషనల్ డ్యామ్ సెఫిటీ అథారిటీ సూచనలను ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. గతంలో కుంగిపోయిన మెడిగడ్డ బ్యారేజ్ ను నేషనల్ డ్యామ్ సెఫిటీ అథారిటీ పరిశీలించి నీటిని ఖాళీ చేయాలని సూచించిందని, అనంతరం సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్ లను పరిశీలించిన డ్యామ్ సెఫిటీ అథారిటీ మెడిగడ్డ లో ఉన్న సమస్యలు ఇక్కడ కూడా ఉన్నాయని ఈ రెండు బ్యారేజ్ లలో కూడా నీటిని ఖాళీ చేయాలని సూచించింది. అథారిటీ సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం నీటిని ఖాళీ చేస్తుందన్నారు. అంతేకాకుండా..' ఈ విషయంలో బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తూ నీటిని నింపాలని డిమాండ్ చెయ్యడం అత్యంత బాధ్యత రాహిత్యం. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని నియమించింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ సారథ్యంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. ఇందులో యు.సి. విద్యార్థి, ఆర్.పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ సభ్యులుగా నియమించింది. ఎన్డీఎస్ఏ డైరెక్టర్ (టెక్నికల్) అమితాబ్ మీనా ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. మేడిగడ్డ బ్యారేజీలోని ఫియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను నిపుణుల అధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ విజ్ఞప్తి చేసింది. స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. బ్యారేజీలను పరిశీలించి, కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించింది. నాలుగు నెలల్లోపు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించింది. బీఆర్ఎస్ నాయకులకు ఎలాంటి సాంకేతిక అవగాహన లేకున్నా మాట్లాడడం దురదృష్టకరం.. కాళేశ్వరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నాణ్యత, నిర్వహణ, నిర్మాణం, డిజైన్లు, అన్ని విషయాలల్లో గత ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కింది. 94 వేల కోట్ల వ్యయం చేసిన ఈ ప్రాజెక్టులో మెడిగడ్డ బ్యారేజ్ గుండెకాయ లాంటిది..



# తెలంగాణలో బిజెపి అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుచుకోవడం ఖాయం






బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

## ఈటల రాజేందర్

రాజేంద్రనగర్, మార్చి3(ప్రభాత ఉదయం) తెలంగాణలో బిజెపి అత్యధిక పార్లమెంటు స్థానాలు గెలుచుకోవటం ఖాయమని మల్కాజిగిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దుద్దాల లక్ష్మీనారాయణ, దాకురి నవీన్ ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర చేరికల కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఖానాపూర్ కు చెందిన నడిమింటి రాజేందర్, దాకురి శివరాజ్, మస్కూరి వెంకటేష్, శంకరి శేఖర్, తలారి నరేష్, గోదా రవి, గూడ మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దాకురి గణేష్, మస్కూరి కుమార్, జల్లి శ్రీశైలం, నరేష్, రాజలింగం, తలారి వేణు, మహేందర్, శ్రీధర్ వీరితోపాటు 100 మంది యువకులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి , రాజేంద్రనగర్ బిజెపి కాంటెస్టెడ్ అభ్యర్థి , కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మండే నాగేష్, ప్రభాకర్ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి జైపాల్ రెడ్డి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు శివరాజ్, నవీన్ యువ మోర్చా అధ్యక్షుడు కావలి సురేందర్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు దుద్దాల మల్లేష్ రామ్మూర్తి, చంద్రమౌళి, బాలరాజ్, చెన్నయ్య, ప్రభాకర్, మాణిక్యం, వాసు చారి నాయకులు పాల్గొన్నారు



రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం లో సమావేశమైన ఆలయ కమిటీ

## ఘనంగా శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు: పూజారి అనంత ఆచారి

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి కమిటీకి సూచించిన పూజారి

రాజేంద్రనగర్, మార్చి3(ప్రభాత ఉదయం) మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం ప్రధానార్చకులు అనంతచారి తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ మాట్లాడుతూ... ఈ నెల 8 వ తేదీన జరరాబోయే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తామన్నారు. దేవాలయం అలంకరణ , 9 వ తేదీన ఉదయం 7 గం నుండి మహాప్రసాదం భక్తులకు ఏర్పాటు చేయడం జరుగుతుంది .శివరాత్రి రోజున ఉపవాసం ఉన్న భక్తులకు మొదటి సారి ఈ సంవత్సరం అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు , స్థానిక నాయకులు వై గోపాల్ , కె.వి రమణ, ఈ వేణుగోపాల్ , పి మురళీ కృష్ణ, ఎం ప్రసాద్. ఏ శ్యామ్ రావు , డి కిరణ్ , కె సతీష్, తదితరులు పాల్గొన్నారు.



మణికొండలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ శశాంక్

## పోలియో రహిత సమాజం కోసం భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ శశాంక్

### మణికొండలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కలెక్టర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి3(ప్రభాత ఉదయం) పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాల గూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ...0i5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలీయో చుక్కలు వేయించి అంగవైకల్యం బారిన పడకుండా కాపాడుకునే బాధ్యత మనపై ఉందన్నారు.ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి స్థాయిలో అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు,డాక్టర్ స్వర్ణ కూమారీ,సంబంధిత డాక్టర్లు,ఆశావర్కర్లు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించడంతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం: సదాలక్ష్మి



రాజేంద్రనగర్, మార్చి 3(ప్రభాత ఉదయం) చిన్నపిల్లలకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించి భవిష్యత్తులో పోలియో బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి సూచించారు. ఆదివారం పోలియో డే సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి ఉడంగడ్డ దళిత బస్తీలో ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సదా లక్ష్మీ మాట్లాడుతూ... ప్రభుత్వం చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించడానికి మన ప్రాంతాలలో కేంద్రాలను ఏర్పాటు చేసిందని తల్లిదండ్రులు విధిగా ఆ కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సబితా, ఆశ వర్కర్లు లావణ్య, బస్తీ వాసులు పాల్గొన్నారు.



మల్లన్న స్వామి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మణికొండ మల్లన్న స్వామి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

గండిపేట, మార్చి3(ప్రభాత ఉదయం) మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం మణికొండ లోని మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవం లో పాల్గొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించగా దేవాలయం కమిటీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ కొండకళ్ళ రామకృష్ణారెడ్డి, ,కావ్య శ్రీరామ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్,మహిళ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ శశాంక్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి3(ప్రభాత ఉదయం) మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ధరణి సదస్సులు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ధరణి సదస్సులను నిర్వహిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్



పద్మశాలిపురం కేదారేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## పద్మశాలి పురంలో కేదారనాథ్ లింగేశ్వర స్వామికి పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, మార్చి3(ప్రభాత ఉదయం) మైలార్దేవపల్లి డివిజన్ పద్మశాలి పురంలో కేదారనాథ్ లింగేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు జరిపారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించగ దేవాలయం కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ స్థానిక నాయకులు కాశి గారి యాదగిరి, రాజు తదితరులు ఉన్నారు.



పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న నవ యువ యూత్ క్లబ్ ప్రతినిధులు

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్

రాజేంద్రనగర్, మార్చి 3(ప్రభాత ఉదయం) మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడి కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి పాల్గొని చిన్నపిల్లలకి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి , అనిత ,టీచర్ మల్లేష్ ,శంకర్, నరేష్ పాల్గొన్నారు.



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వై శ్రీధర్

## చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి: వై శ్రీధర్

రాజేంద్రనగర్, మార్చి 3(ప్రభాత ఉదయం) చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం కోసం భాగస్వాములు కావాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్నారు. ఆదివారం పోలియో దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ వార్డ్ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి ఇ. వేణుగోపాల్, వార్డ్ ఆఫీస్ ఇంచార్జ్ పద్మావతి ,ఆశ వర్కర్ మినా ,అంగన్వాడీ టీచర్ సంగీత ,శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.



బాలుడికి పోలియో చుక్కలు వేస్తున్న శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి

## పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి

శంషాబాద్, మార్చి 3(ప్రభాత ఉదయం) చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు తల్లిదండ్రులు వేయించాలని శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం శంషాబాద్ పురపాలక సంఘ కార్యాలయం, 18 వార్డులో అంగన్వాడి సెంటర్ లో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లలకు భవిష్యత్తులో పోలియో బారిన పడకుండా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.




బీచుపల్లి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న షాద్ నగర్ ఏసీపి రంగస్వామి

## బీచుపల్లి శ్రీఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న షాద్ నగర్ ఎసిపి రంగస్వామి

ఎర్రవల్లి ,మార్చి3(ప్రభాత ఉదయం)ఎర్రవల్లి మండలం బీచుపల్లి శ్రీఆంజనేయ స్వామి వారిని షాద్ నగర్ ఎసిపి సిహెచ్ రంగస్వామి దంపతులు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో గద్వాల డిఎస్పీగా విధులు నిర్వహించిన సిహెచ్ రంగస్వామి బదిలీపై షాద్ నగర్ ఏసిపిగా బదిలీ అయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుంది

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి స్వాగతిస్తున్న జగదీశ్వర్ గౌడ్

### బిజెపి, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

కూకట్‌పల్లి, మార్చి 3 (ప్రభాత ఉదయం) చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, మీతో నడుస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ జయశంకర్ నగర్, మహంకాళి నగర్, శంశిగుడా నుంచి రాయపాటి వెంకటకృష్ణ, రాయపాటి రమణ, కేటీఆర్ కాలనీ కరుణాకర, అనిల్, జయశంకర్ కాలనీ మహేష, దుర్గ, గాఫోర్, దేవా నాయక్ ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీ నుంచి సుమారు 400 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు, మహిళలు స్థానిక నాయకులు పట్వారీ శశిధర్ నేతృత్వంలో, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,నాయకులు నల్ల సంజీవ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెసులో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేలాని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ ముదిరాజ్,వీరేందర్ గౌడ్,ప్రభకర్ రెడ్డి,మనెపల్లి సాంబశివరావు, సంగారెడ్డి, ప్రభాకర్, దినేష్, తిరుపతి, రమేష్, రవి, మారెళ్ళ, శ్రీనివాస్, సంగామేశ్, అగర్వాస్, బుక్కా శ్రీను, తిరుపతి, రవి యువ నాయకులు రెహ్మాన్, లోకేశ్, మజ్జర్, పండు, శివ, ప్రవీణ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేయగలిగిన వాటికే మాట ఇస్తుంది.. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది: భట్టి



మధిర:ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అమలు చేయని గత బీఆర్ఎస్ పాలకులు మూడు నెలలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్యారంటీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అమలు చేయని గత బీఆర్ఎస్ పాలకులు మూడు నెలలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్యారంటీ లు అమలు చేయడం లేదని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని,బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే నాకు జాలేస్తున్నదని ఉప ముఖ్యంత్రి, ఆర్థిక ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం మండల పరిధిలోని రొంపి మల్ల,జాలిముడి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనాలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...ప్రజల కోసం పని చేసే నిబద్ధత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని,కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా పథకం,రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని,మహిళలకు 500 రూపాయలకే సిలిండర్,అర్హులైన లబ్ధిదారులకు 200ల యూనిట్ల వరకు ఉచితంగా గృహ విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేయగలిగిన వాటికే మాట ఇస్తుంది మాట ఇస్తే అమలు చేసి తీరుతుంది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపునే రాష్ట్రంలో 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు.10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక గ్రూప్ -1 నోటిఫికేషన్ వేయలేదు అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసాం,పరీక్షలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు.పేద,బడుగు బలహీన పేద మధ్యతరగతి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిష్ణాతులైన ఫ్యాకల్టీ తో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ నుంచి ఉచితంగా కోచింగ్ ఇస్తామన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పెద్దపీట వేసిందని,రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని,అద్దె భవనాలు,అర కొర వసతుల మధ్యన ప్రస్తుతం రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు కొన్ని భయంకరంగా ఉన్నాయి వాటిని త్వరితగతిన ప్రక్షాళన చేసేందుకు,ఎస్సీ,ఎస్టీ,బీసీ గురుకుల పాఠశాలలు ఒకే చోట నిర్మాణం చేయబోతున్నారు.అక్కడే కామన్ ప్లేగ్రౌండ్,ల్యాబ్స్ తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది.ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా విద్యను అందించడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతమన్నారు.వడ్డీ లేని రుణాలను నిలిపివేసి గత ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని,డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నది.సంపద సృష్టించడం సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం అన్నారు.మధిర మండలం యంగ్రపల్లి గుట్టల వద్ద ఉన్న భూములను పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్తామని,యాంగ్రపల్లిలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో పరిశ్రమలు పెట్టడానికి మందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని,యంగ్రపల్లి పారిశ్రామిక వాడ అభివృద్ధిలో భాగంగా రొంపిమల్ల నుంచి యంగ్రపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 2.80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశామన్నారు.త్వరలో యంగ్రపల్లి పారిశ్రామిక వాడకు భూమి పూజ చేయునట్లు పేర్కొన్నారు.జాలిముడి ప్రాజెక్టు ఎడమ,కుడి కాలువల ద్వారా రెండు మండలాలకు త్రాగు,సాగునీరు అందిస్తున్నట్లు,పేద మధ్య తరగతి ప్రజలు వీకెండ్ సెలవుల్లో ఉల్లాసంగా,ఉత్సాహంగా గడపడానికి జాలిముడి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని, జాలిముడి ప్రాజెక్టు వద్ద బీటీ రోడ్ నిర్మాణానికి 52 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో పాటు పనులను ప్రారంభం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత,డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,నాయకులు నిడమానూరు వంశీ,అద్దంకి రవికుమార్,యర్రగుంట రమేష్,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



హైదర్గూడ లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ సంగీత


# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి: కార్పొరేటర్ సంగీత

### హైదర్గూడ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సంగీత

రాజేంద్రనగర్, మార్చి3(ప్రభాత ఉదయం) పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ అన్నారు ఆదివారం అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ లో పోలియో దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ ...మన భారతదేశం పోలియో రహిత దేశం కానీ కొన్ని దేశాలలోపోలియో ఇప్పటికీ ఉందని గుర్తు చేశారు. చిన్నారులు పోలియో బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శైలజ ,ఆశా వర్కర్లు జయశ్రీ ,ఆర్ పి రాణి ,బిజెపి అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్ ,ఎస్ శ్రీశైలం, కొంగల్ల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈటెలకు శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్‌పల్లి,మార్చి3 (ప్రభాత ఉదయం) మల్కాజిగిరి ఎంపీ బిజెపి అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కు ఆదివారం శామీర్ పేట లో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ నివాసంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువా లో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్ , కొల్లా శంకర్ , కలిగినేడి ప్రసాద్ , వీరు , శిరిగినిడి హరీష్ , అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు , రంగబాబు , నామన బుల్లి రాజు , వాసుదేవరావు, యోగేష్ , మధుసూదన్ రెడ్డి, రాజేష్ , సుబ్బు , బండ్రెడ్డి గోపి ,విజయ్ ,కామేష్, వీర మహిళలు మహాలక్ష్మి , లక్ష్మీ , కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు పద్మయ్య , వినోద్,శ్రావణ్, హేమ సుందర్ ,శైలేష్ , హరిబాబు, తదితరులు పాల్గొన్నారు .



ఈటలకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి బిజెపి నాయకులు



# పోలియో నివారణ చుక్కలు వేయించాలి

## నిండు జీవితానికి రెండు చుక్కలు

గద్వాల(కేటిదొడ్డి) మార్చి3(ప్రభాత ఉదయం)ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి పోలియోను నివారించాలని ఎఎన్ఎం వెంకటేశ్వరమ్మ అన్నారు. ఆదివారం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలోని హెల్త్ సెంటర్ వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పోలియో రహిత సమాజం కోసం కలిసికట్టుగా పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ పుష్పమ్మ, అంగన్ వాడి టీచర్ అరుణ పాల్గొన్నారు.



జమ్మిచెడులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డీఎంహెచ్ఓ

# ఐదేళ్ల లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి

## డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ

గద్వాల,మార్చి3(ప్రభాత ఉదయం) ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారుల కు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శశికళ సూచించారు. ఆదివారం జమ్మిచేడు గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆమె పాల్గొని 0 - 5 సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళ మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లాలో 0 - 5 సంవత్సరాల లోపు పిల్లలు దాదాపు 73,870 ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా వైద్య సిబ్బంది అందరూ పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. ముఖ్యంగా వైద్య సిబ్బంది అందరూ హై రిస్క్ ప్రాంతాలను సందర్శించి అక్కడ ఉన్నటువంటి పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని కోరారు. బూత్ ఆక్టివిటీ పల్స్ పోలియో కార్యక్రమంలో 71,099 (96.25) 0-5 సంవత్సరం లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ కే.సిద్ధప్ప , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే.మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, తిరుమలేష్ రెడ్డి, వరలక్ష్మి , రవి చందర్, కవిత ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జగదీశ్వర్ గౌడ్

# తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, మార్చి 3 (ప్రభాత ఉదయం) చిన్నారులకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని శేరి లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు పోలియో చుక్కలు చిన్నారులకు వేయించి పోలియో బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడేందుకు వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పోలియో చుక్కలు చిన్నారులకు శ్రీ రామ రక్షయని,ఆరోగ్య భారత్‌ను నెలకొల్పేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనేపల్లి సాంబశివరావు, సంగారెడ్డి, ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.